జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం | 27 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 7

## మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఇకనైనా
# సౌకర్యాలు మెరుగుపరచండి



### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): గత రెండు దశాబ్దాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఇప్పటికైనా సకల సౌకర్యాలు కల్పించి, ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )కోరారు.సోమవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ..మిగతా 5లో

## మత్స్యకార సొసైటీల
# బలోపేతానికి కృషి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో మాత్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య కారులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంక్ రుణాలు మంజూరు కు సంఘ ప్రతినిధులు,బ్యాంక్ అధికారులను సమన్వ యం చేయాలని సూచించారు.గ్రామ ..మిగతా 2లో




## మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ
# పనులకు శంకుస్థాపన

**వర్చువల్‌గా చేసిన ప్రధాని మోడీ**
**9.5 కోట్లతో ఆధునీకరణ పనులు**
**మారనున్న స్టేషన్ రూపు రేఖలు**

మిర్యాలగూడ ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ ' పథకం లో భాగంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఆధునీకరణ పనులకు సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి, డి ఈ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆధునీకరణ లో భాగంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రూ.9.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి అన్నారు.ఈ నిధులతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్ నుఅత్యంత సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.లిఫ్ట్,కార్ పార్కింగ్, పార్క్, మొక్కల పెంపకం మొదలైన పనుల తో మిర్యాలగూడ స్టేషన్ అత్యంత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్ది ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.ఈ యొక్క శంకుస్థాపన కార్యక్రమంలో నల్గొండ శాసన మండలి సభ్యుడు యం.సి.కోటి రెడ్డి ,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో ఎంపికై ఆధునీకరణ జరుగుతున్నందున హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బీజేపీ నాయకులు సాధినేని శ్రీనివాసరావు,బి.రతన్ సింగ్ నాయక్ , రేపాల పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు,ఎడ్ల రమేష్,ఎస్ ఎస్ ఈ (వర్క్స్ ) లక్ష్మణ్,స్టేషన్ సూపరిండెంట్ తారకేశ్వర్ రావు,కమర్షియల్ సూపర్వైజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చేరుకున్న కైర్యాలీ పాఠశాల విద్యార్థులు




4

# నెలాఖరు నుంచి రెండు గ్యారెంటీల అమలు

**గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయం**
**తాగునీటి సమస్య నివారణకు ప్రాధాన్యత**
**మిషన్ భగీరథ నీరు సక్రమ సరఫరాపై దృష్టి**

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు

**ముందు పరసలో బిజెపి..**
**భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్**
**కాంగ్రెస్ టికెట్ కోమటిరెడ్డి లక్ష్మీకేనా...?**
**బిఆర్ఎస్ నుంచి భువనగిరి టిక్కెట్ ఆశిస్తున్న గుత్తా అమిత్ రెడ్డి...?**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నాయకత్వం మంచి ఊపు మీద ఉన్నదని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను ..మిగతా 2లో







## సమగ్ర మూల్యాంకనం ద్వార పని భారం తగ్గుతుంది

హాలియా,ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి) : సమగ్ర మూల్యాంకనం ద్వారా విద్యార్థులకు చదువు పట్ల అవగాహన పెరిగి పనిభారం తగ్గుతుందని తిరుమలగిరి( సాగర్) ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసులు అన్నారు.సోమవారం హాలియా పట్టణంలోని ఆకాంక్ష హై స్కూల్,లక్ష్యా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి సీసీఈ ధ్రువీకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో పిల్లలపై ఒత్తిడిని తగ్గించేందుకు సీసీఈ విధానం అమల్లోకి వచ్చిందని అన్నారు.పిల్లలు పాఠశాలలో ఉన్న సమయంలో ప్రతి అంశాన్ని సమగ్రంగా మూల్యాంకనం చేయడం వల్ల విద్యార్థులకు ఉన్నత చదువుల్లో తోడ్పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీసీఈ ధ్రువికరణ సభ్యులు వి.నోవా, పి.శ్రీనివాస్ ఆకాంక్ష హై స్కూల్ ప్రిన్సిపాల్ మోధాల రవీందర్, డైరెక్టర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## బాక్సింగ్‌లో వెండి పతకం సాధించిన షేక్ ఫరిహాను అభినందించిన ఆర్డిఓ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26, ( ప్రజా జ్యోతి ): బాక్సింగ్లో అత్యంత ప్రతిభ కనబరిచి వెండి పతకం సాధించిన షేక్ ఫరీహ ను సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో బి చెన్నయ్య అభినందించారు. ఈనెల 21, 22న తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ టోర్నమెంటులో మిర్యాలగూడకు పట్టణానికి చెందిన షేక్ ఫరీహ 46-49 వెయిట్ విభాగంలో వెండి పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆర్డీవో చెన్నయ్య మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఆత్మ రక్షణ, ఆరోగ్యం కోసమే కాకుండా స్పోర్ట్స్ మెరిట్లో ప్రభుత్వం అందించే బెనిఫిట్స్ కోసం బాక్సింగ్ లాంటి క్రీడలను నేర్చుకొని ప్రతిభ చూపాలి అన్నారు. ఈ సందర్భంగా కోచ్ జి రవీందర్ గౌడ్ ను అభినందించారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో రవీందర్ గౌడ్ ఇచ్చే శిక్షణ కార్యక్రమాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి



చివ్వెంల ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి): చివ్వెంల మండలం దురాజ్ పల్లి గ్రామం లో పానుగోటి రుక్కమ్మ వయసు 60 సం జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 రోడ్డు దాటుతుండగా %ఖూ08ఖూ%2630 నెంబర్ కారు విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వెళ్తుండగా అతివేగంగా వచ్చి రుక్కమ్మకు తగిలి వెళ్లిపోగా తలకు కాళ్లకు చేతులకు ఇతరచోట్ల బలమైన గాయలై అక్కడికక్కడే మృతి చెందింది.ఆమె కూతురు మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చివ్వెంల ఎస్సై తెలిపారు.

# మత్స్యకార సొసైటీల బలోపేతానికి కృషి

మొదటి పేజీ తరువాయి...



పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను మత్స్య శాఖకు బదలాయింపు చేయడం వలన అన్ని జి.పి.లకు ఎక్కడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని జి.పి.లకు ఉత్తర్వులు జారీ చేయాలనీ సూచించారు.జి.పి లలో ఎండిపోయిన చెరువుల రకం (లీజు) నిబంధనల మేరకు మాఫీ చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అన్ని నియోజక వర్గాల్లో మత్స్య కారుల సొసైటీల బలోపేతానికి అలాగే సమస్యల పరిష్కారానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎక్కడకూడా చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహశీల్దార్లు,ఎంపీడీఓ లు,పంచాయతీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంఘాల చీఫ్ ప్రమోటర్ బి.శ్రీనివాస్,వివిధ మండలాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు

మొదటి పేజీ తరువాయి...

అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తున్నది. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేయగా, మరో రెండు గ్యారెంటీలను ఈనెల 27న ప్రారంభించబోతున్నారు. వీటితోపాటు పలు హామీలతో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఎంపిక చేయబోతున్నట్లు తెలుస్తోంది. భువనగిరి పార్లమెంటు లో కాంగ్రెస్ నుంచి ఎవరిని నిలబెట్టిన గెలిచే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి. ఇటీవల ఎన్నికల్లో అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థుల ఎంపిక క్లిష్టతరంగా మారబోతున్నట్టు తెలుస్తుంది. ఆ పార్టీ నుంచి బోనగిరి ఎంపీగా పోటీ చేసేవారు కేవలం తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికే పనికి వస్తుందనీ చెప్పుకోవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆ పార్టీని వెంటనే ప్రజలు ఆదరిస్తారన్నది సంశయంగానే మారిందని చెప్పవచ్చు. బిజెపి పార్టీ అందరికంటే ముందుగానే తమ అభ్యర్థులను మొదటి లిస్టులో ప్రకటించింది. మరో మారు కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం కోసం తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. మోడీనే మరోమారు ప్రధాని అంటూ విస్తృత ప్రచారానికి తెర తీసింది. అందుకు అనుగుణంగా బిజెపి ఆది నాయకత్వం దేశవ్యాప్తంగా" గామ్ చలో", "విజయ్ సంకల్పయాత్ర" ల పేరుతో బిజెపి కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్య నాయకులు గ్రామాలలో మొదటి విడత ప్రచారం పూర్తి చేశారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి బూర నర్సయ్య గౌడ్ ను ఎంపిక చేసి పేరును ప్రకటించింది. బూర నర్సయ్య గౌడ్ 2014లో టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో మరో బారు టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికే బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ దక్కింది. దీనితో మునుగోడు ఉప ఎన్నికలకు ముందు బూర నర్సయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. బిజెపిలో చేరిన నాటి నుంచి ఎంపీ టికెట్ పై ఆశలు పెట్టుకున్నారు. బూర నర్సయ్య గౌడ్ ఆశించిన విధంగానే భువనగిరి పార్లమెంటు సీట్ కు బూర నర్సయ్య గౌడ్ ను బిజెపి అధిష్టానం ఎంపిక చేసింది. గతంలో ఇక్కడ ఎంపీగా పనిచేసిన అనుభవంతో బూర నర్సయ్య గౌడ్ మళ్ళీ ఎన్నికలను ఎదుర్కోబోతున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా ప్రధాని మోడీకి వస్తున్న ఆదరణలో భువనగిరి పార్లమెంటు స్థానాన్ని గెలుచుకుంటామని ధీమాలో బిజెపి నాయకులు ఉన్నారు.

### బిఆర్ఎస్ భువనగిరి ఎంపీ సీటు గుత్తా అమిత్ రెడ్డి కేనా...!

గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కావడంతో ఆ పార్టీ నాయకులు చెల్లాచెదరవుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలువురు టిఆర్ఎస్ నేతలు బిజెపి, కాంగ్రెస్ పార్టీల లో చేరిపోతున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎన్నికల అనంతరం కాలు విరిగి ఇంటికే పరిమితమయ్యారు. తిరిగి ఈనెల 13న నల్లగొండలో బహిరంగ సభ తో మళ్లీ నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పడానికి నేనున్నానంటూ ముందుకు వచ్చారు. ఎన్నికలు అయిన తర్వాత నుంచే మాజీమంత్రి కేటీఆర్, హరీష్ రావులు పార్లమెంటు ల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ అధికార కాంగ్రెస్ ను విమర్శిస్తూ వస్తున్నారు. గత పది ఏళ్లుగా అధికారం అనుభవించి, ఇటీవలనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడంతో ప్రజల సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. కేటీఆర్, హరీష్ రావులు కేవలం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికార కాంగ్రెస్ పార్టీలలోకి వెళ్లకుండా నిరోధించేందుకే విమర్శలు చేస్తుండడంతో వాటిని ప్రజలు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. పార్లమెంటు సభ్యులను ఎంపిక చేయడంలోనూ బిఆర్ఎస్ నాయకత్వం ఎటు తేల్చుకోలేక పోతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే భువనగిరి, లేదంటే నల్లగొండ పార్లమెంటు స్థానాలలో ఒకటి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్త అమిత్ రెడ్డి ఆశిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మునుగోడు, నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ టికెట్లలో ఏదేని ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఆశించినా అది సాధ్యపడలేదు. గుత్తా సుఖేందర్ రెడ్డి తన కుమారునికి ఎంపీ టికెట్ తప్పనిసరిగా కావాలని కెసిఆర్ వద్ద పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. కానీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ కేవలం సూర్యాపేట నుంచి మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని మాత్రమే ప్రజలు అసెంబ్లీకి పంపించారు. మిగిలిన చోట్ల అభ్యర్థులంతా ఓటమి పాలు కావడంతో వారిలో ఇద్దరు భువనగిరి పార్లమెంటు స్థానాన్ని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. వారిలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అధిష్టానం వీరిలో ఎవరికి అవకాశం ఇస్తుందో వేచి చూడాల్సిందే.

### భువనగిరి కాంగ్రెస్ టికెట్ కోమటిరెడ్డి లక్ష్మికేనా...!

అధికార కాంగ్రెస్ పార్టీ లో పార్లమెంటు సీట్లను ఆశిస్తున్న వారి సంఖ్య భారీగానే ఉన్నట్టు కనిపిస్తుంది. అందులో భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి పేరు ముందు వరుసలో వినిపిస్తున్నది. భువనగిరి పార్లమెంటు స్థానంలో కోమటిరెడ్డి సోదరుల హవా నే నడుస్తుండటం గమనార్హం. కోమటిరెడ్డి సోదరులను కాదని భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ అధిష్టానం సైతం ఎవరికి ఇచ్చే సాహసం చేయకపోవచ్చునని కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించింది భువనగిరి పార్లమెంటు సభ్యునిగా గెలవడం నుంచే జరిగింది. తదుపరి 2014లో జరిగిన పార్లమెంటే ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ని బూర నర్సయ్య గౌడ్ ఓడించారు. అనంతరం ఎమ్మెల్సీగా, 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి గెలిచి ఈ ప్రాంతంలో తన పట్టుని నిలుపుకున్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై ఈ స్థానంలో కోమటిరెడ్డి సోదరులకు తిరుగు లేదని నిరూపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి సోదరులు భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి తమ సత్తాను మరోసారి చాటుకున్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఈ టికెట్ ను కోమటిరెడ్డి లక్ష్మికి కేటాయిస్తారని ప్రచారం కార్యకర్తలలో జరుగుతున్నది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్న కుమారుని పేరు వినవస్తున్నది. కానీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తే భువనగిరి పార్లమెంటు స్థానాన్ని ఇతరులకు ఇవ్వడానికి సుముఖంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. మంత్రివర్గంలో స్థానము లభించని పక్షంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కోమటిరెడ్డి కుటుంబ సభ్యులలో ఒకరినీ నిలబెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కోమటిరెడ్డి సోదరులు కాదంటే భువనగిరి స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా నిలిచే వారి సంఖ్య భారీగానే ఉన్నట్లు తెలుస్తుంది.

## ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవము వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా రాజకీయ నాయకులుగా పాత్రలు పోషించి తమ పాత్రపై పూర్తి అవగాహన పెంచుకొని రేపటి భవిష్యత్ ఊహించుకొని ఉత్సహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.కె రాజారెడ్డి ఈ. శ్రీనివాస్ రెడ్డి బాలగంగాధర్ రెడ్డి వీర బ్రహ్మాచారి నర్సింహ రావు ధనమ్మ నాగమణి అంజయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# సాధనతోనే లక్ష్యం సాధ్యం: డాక్టర్ కె.నారాయణ రెడ్డి





చౌటుప్పల్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి ) సాధన తోనే లక్ష్యం సాధ్యం మని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ లోని జయశ్రీ ఫంక్షన్ హాలులో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. నారాయణ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ చదువు, భవిష్యత్ పట్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రేరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే సరైన ఆలోచనతో సాధన ముఖ్యమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది గొప్పవారి జీవితాలను గమనిస్తే చదువు, శిక్షణ, కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష ఒక ఇంధనంగా ఉపకరించాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై మొగ్గు చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దని, అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతరం ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పి.లక్ష్మణ్ జీవితంలో విజయం సాధించాలంటే, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలంటే తీసుకునే నిర్ణయాలు, సాధనల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి) చింతకుంట్ల మాజీ ఉపసర్పంచ్ యేకుల సురేష్ అనిత మొదటి పుత్రిక యేకుల స్టార్ల ఏంజెలిన్ ద్వితీయ పుట్టిన రోజు సందర్భంగా ఆచిన్నారిని ఆశీర్వదించి, పాపతో పుట్టిన రోజు కేక్ కట్ చేపించి , చిన్నారిని ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.

## జిల్లాస్థాయి కబడ్డీ జట్టుకు మరాటి లింగస్వామి ఎంపిక



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 70వ సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన మరాటి లింగస్వామి సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. క్రీడాకారులు వచ్చే నెల 2,3,4 తేదీలలో నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ లో జరిగే 70వ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి ఆడటం జరుగుతుంది అని యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా పవర్ యువజన సంఘము సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో రాణించి గ్రామ ప్రతిష్టాతను పెంచాలని కోరారు.



## పార్లమెంటరీ స్థాయి సమావేశాన్ని జయప్రదం చెయ్యాలి

### జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) మార్చ్ 3న జరిగే భువనగిరి పార్లమెంటరీ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం రోజున పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం నియోజకవర్గస్థాయి సమావేశానికి మంద కృష్ణ మాదిగ రావడం జరుగుతుంది అని పోచంపల్లి మండలం నుండి అత్యధికంగా ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ పాముకుంట్ల బసవయ్య మాదిగ పెద్దల శ్రీనివాస్ మాదిగ కంచర్ల గణేష్ మాదిగ సిర్పంగి మహేష్ మాదిగ గంగయ్య మాదిగ బాబురావు మాదిగ సురేష్ మాదిగ పాల్గొన్నారు.




## బీజేపీ జిల్లా కార్యవర్గం ఎన్నిక

### నియామక పత్రాలను అందజేసిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్

భువనగిరి ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,పాశం భాస్కర్ జిల్లా కమిటీనీ ప్రకటించి వారికి నియామక పత్రం ఇవ్వడం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ఊట్కూరి అశోక్ గౌడ్ యెన్నం శివకుమార్ ఉపాధ్యక్షులుగా రమణ గోని శంకర్,బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి కార్యదర్శులుగా బత్తుల జంగయ్య గౌడ్,పట్నం శ్రీనివాస్ కొప్పుల,యాదిరెడ్డి,కాదూరి అచ్చయ్య,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా బుల్లెట్ మాధురి చంద్ర,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునీగా దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్ కిసాన్,మోర్చా జిల్లా అధ్యక్షునిగా పకిర్ రాజేందర్ రెడ్డి ని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## అక్కెనపల్లిలో వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి



నార్కట్ పల్లి ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి) చిట్యాల వ్యవసాయ మార్కెట్ నుండి నార్కట్పల్లి మండలాని ఫర్నికేషన్స్ చేసి అక్కినపల్లిని వ్యవసాయ మార్కెట్ చేయాలని అక్కెనపల్లి మాజీ ఎంపిటిసి , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తక్కువ ఉన్న గ్రామాలు చిట్యాల మండలం నుండి ఎక్కువ ఉన్న గ్రామాలు ఉన్న నార్కట్పల్లి మండలాన్ని బై ఫర్నికేషన్స్ చేసి ఆసిఫ్ నహర్ పరిధిలోని అత్యధికంగా వరి ధాన్యం ఉత్పత్తి అవుతున్న అక్కినపల్లి కూడలి గ్రామాన్ని శాస్త్రీయ పద్ధతిలో రైతుల ప్రయోజనాలను%ఆ% సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని అక్కెనపల్లి మార్కెట్ వ్యవసాయ మార్కెట్గా ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదని ఆయన ముఖంగా తెలిపారు.

# యర్రవరం గ్రామ సర్పంచ్‌కి ఘనంగా సన్మానం





కోదాడ రూరల్ ఫిబ్రవరి 26 : (ప్రజా జ్యోతి ) యర్రవరం గ్రామ అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి రైతు బిడ్డగా అన్నదాతగా సహాయ గుణ వంతుడు పేదల ఆపద్బాంధవుడు ప్రజల నాయకుడిగా యర్రవరం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకుడు గ్రామ అభివృద్ధికి తోడ్పడి తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచులలోనే అత్యధిక వయసు కలిగిన ఏకైక సర్పంచ్ యర్రవరం గ్రామ సర్పంచ్ వీరేపల్లి వెంకట సుబ్బారావు ఆదర్శవంతుడైన వీరేపల్లి వెంకట సుబ్బారావు నీ చుట్టుపక్కల గ్రామాల వారు కలిసి యర్రవరం గ్రామంలో సర్పంచ్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. అక్కడి గ్రామ ప్రజలు నాయకులు విద్యావంతులు ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు మాట్లాడుతూ వీరేపల్లి వెంకట సుబ్బారావును ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలో నడవాలని నడుద్దామని అన్నారు. అలాగే వారిని ఆదర్శంగా తీసుకొని చుట్టు గ్రామాల నాయకులు పదవి బాధ్యతలు చేపడుతూ తమ గ్రామ అభివృద్ధి పనులను చేస్తూ ఆదర్శంగా నడుస్తున్నామని అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో యర్రవరం గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్, ఎంపీపీ. మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ. మండలపు కృష్ణకుమారి, హైకోర్టు లాయర్ బ్రహ్మం, తుమ్మటి వరప్రసాద్, ముత్తవరపు పాండురంగారావు, వంగవీటి రామారావు, కేవిఎన్ ప్రసాద్ గౌడ్, వేమూరి మధు, పాస్ చైర్మన్ నల్లజాత శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అంబేద్కర్ భిక్షాతండా, నలజాత రామారావు, రావుల వెంకటేశ్వర్లు, వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి, సుల్తాన్ వెంకటేశ్వర్లు, వీరేపల్లి సత్యం, ఎస్.కె హుస్సేన్, ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్‌ను పరామర్శించినఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట ఫిబ్రవరి 26. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సూర్య ప్రభంజనం ఎడిటర్ ఏటెల్లి శ్రీనివాస్ ను స్థానిక నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఆయన నివాసానికి చేరుకొని శ్రీనివాస్ పరామర్శించి ప్రస్తుత ఆరోగ్యవివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్,పున్న జగన్మోహన్, మందడి రవీందర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎంపీటీసీలు ఎండి రెహాన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీకి సిద్ధం

### పిల్లి రామరాజు యాదవ్

### పార్లమెంటు ఎన్నికలపై నియోజకవర్గాల వారీగా సమీక్షలు -పరంగిరాము

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26, ( ప్రజా జ్యోతి ): అధిష్టానం ఆదేశిస్తే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ లోని స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ పరిగి రాము ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో రాబోయే ఎంపీ ఎన్నికలలో భాగంగా వివిధ నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నీ బలోపేతం చేసేందుకు ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి సమస్యల పైన అభివృద్ధి పైన చర్చించడం జరిగిందన్నారు. గుర్తించిన సమస్యలు, అభివృద్ధి పనులపై ఒక మేనిఫెస్టో తయారు చేయనున్నట్లు పరంగి రాము అన్నారు.రానున్న ఎంపీ ఎన్నికలలో పార్టీ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసిసి జిల్లా కన్వీనర్. ఎండి జలీల్, ఏఐఏఎంఎస్ జిల్లా నాయకురాలు.పద్మ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు గంట సుధాకర్, సైదులు, ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎద్దు ప్రవీణ్ కుమార్, దొనకొండ వెంకన్న, గణేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు నుంచి రెండు గ్యారెంటీల అమలు

నిడమనూరు ,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా రెండు గ్యారెంటీలను అధికారం చేపట్టగానే అమలు చేసింది. ఆ తరువాత మరో నాలుగు గ్యారెంటీల అమలుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే. దరఖాస్తులన్నీ ఆన్లైన్ చేసి విచారణ కూడా చేపట్టారు. ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించారు. ఈ క్రమంలోనే మరో రెండు గ్యారెంటీలైన ఉచిత విద్యుత్ రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెల్ల రేషన్ కార్డు కలిగి 200ల యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వారికి గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు రంగం సిద్ధం చేసింది. ఈ నెల 22న హైద్రాబాద్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆరు గ్యారెంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ సభ్యులు సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో సమీక్షించారు. ఈ రెండు పథకాలు అమలు విధి విధానాలపై చర్చించారు. రెండు, మూడు రోజుల్లో విధివిధానాలను ప్రకటించి ఈ నెల 29 నుండి అమలులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మార్చి మొదటి వారంలో విద్యుత్ బిల్లుల రీడింగ్లు తీసి వినియోగదారులకు అందజేయనున్నారు. 200ల యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి జీరో బిల్లులు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా కావాలనే విద్యుత్తును కట్ చేస్తే సస్పెన్షన్ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆకారణంగా విద్యుత్తును నిలిపివేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తం అయ్యారు. పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. విద్యుత్" విద్యుత్ సరఫరాలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలోనే 200ల యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి మార్చి నెల నుండి విద్యుత్ బిల్లులు చెల్లించే అవసరం ఉండదు. అదేవిధంగా రూ.500లకే గ్యాస్ సిలిండరు అందించేందుకు గాను విధి విధానాలను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అర్హులందరికి గ్యాస్ సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందించే విషయంలో లోపాలు ఉంటే అధిగమించేందుకు అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరూ ఈ రెండు పథకాలను నిర్ణయించిన విధివిధానాల ప్రకారం పొందవచ్చు. ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తుల్లో తప్పులు చోటు చేసుకుంటే సవరించేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. విద్యుత్ బిల్లుల కలెక్టర్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లను ఈ సవరణ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ధరఖాస్తులు చేసుకోని వారు సైతం తిరిగి చేసుకునే అవకాశం కూడా కల్పిస్తూ ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు అదే పనిలో నిమగ్నమైయ్యారు. ఎట్టకేలకు మరో రెండు గ్యారెంటీలు మార్చి మొదటి వారం నుండి పూర్తి స్థాయిలో అమలులోకి రానున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకుంటుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వర్షపాతం నమోదు తగ్గింది. ఫిబ్రవరి మాసంలోనే భూగర్భ నీటిమట్టం నీటిమట్టం అడుగంటింది. బోర్లు, బావులు ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో సైతం నీటిమట్టం తగ్గింది. గ్రామాల్లో నిర్మించిన మంచినీటి ట్యాంకులు నిండని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్యల నెలకొంది. తాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు.ఈ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నగరాలు,పట్టణాలు, గ్రామాలు, ఆవాస గ్రామాలకు సైతం మంచినీరు అందేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమైయ్యారు. పనిచేయని బోర్లు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న నీటి వనరులు అన్నింటిని పునఃరుద్ధరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో గ్రామాలకు సక్రమంగా సరఫరా కావడం లేదు. దీంతో అధికారులు ఎక్కడ లోపాలు ఉన్నాయో సవరించే పనిలో నిమగ్నమయ్యారు. అధిక గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద నిర్మించిన ట్యాంకులకు నీరు అందడం లేదు. తరుచుగా పైపులైన్లు లీక్ అవ్వడంతో నీరు వృధాగా పోతుంది. ఈ క్రమంలోనే మిషన్ భగీరథ నీటి సక్రమంగా సరఫరాపై అధికారులు దృష్టి సారించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ వేసవిలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావద్దని అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ తాగునీటి సమస్య నివారణకై చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రభుత్వ పథకాలు అందేలా కృషి: సురుగు రాజమ్మ



చౌటుప్పల్ ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవలమ్మ నాగారం ఎంపీటీసీ సురుగు రాజమ్మ అన్నారు.సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ఆవర్ణములో దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన వల్లముల యాదమ్మ,బొమ్మ రాములు,ముడుగుల లలిత,వడ్డేపల్లి యాదమ్మ, పినింటి నర్సిరెడ్డి లకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీటీసీ సురుగు రాజమ్మ అందజేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కల్యాణ లక్ష్మి లబ్దిదారులు పాల్గొన్నారు.

## కోదాడ పిఏసీఎస్ ఛైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

### అందరి సహకారం తో సొసైటీ అభివృద్ధి కి కృషి చేస్తా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లకు కృతజ్ఞతలు....పిఏసీఎస్ ఛైర్మన్ ఓరుగంటి





కోదాడ టౌన్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) కోదాడ పిఏసీఎస్ ఛైర్మన్ గా ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఉన్న ఛైర్మన్ ఆవుల రామారావు పై అవిశ్వాస తీర్మానం నెగ్గడం తో ఛైర్మన్ పదవి కి ఖాళీ ఏర్పడగా జిల్లా సహకార సంఘం అధికారులు కోదాడ పిఏసీఎస్ లో పాలకవర్గం సభ్యుల సమావేశం నిర్వహించి ఎన్నిక నిర్వహించారు. పాలకవర్గం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడం తో అధికారులు శ్రీనివాస్ రెడ్డి ఛైర్మన్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి, పాలకవర్గం సభ్యుల సహకారం తో సొసైటీ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి దక్కేందుకు సహకారాలు అందించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణరెడ్డి , ముత్తవరపు పాండు రంగారావు,యర్నేని బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా నూతనంగా ఛైర్మన్ గా ఎన్నికై పదవి చేపట్టిన ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు వంగవీటి రామారావు, వర ప్రసాద్ రెడ్డి,దేగ శ్రీధర్,ముత్తవరపు పాండు రంగారావు,పిఏసీఎస్ ఛైర్మన్ నల్లజాల శ్రీనివాస్, మల్లెల బ్రహ్మయ్య, రజని కాంత్, ధనమూర్తి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రఫీ, హాసన్ అలీ, రాజారావు,నజీర్ తదితరులు అభినందించారు.

# రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ క్రీడలు





## క్రీడలను ప్రారంభించిన దేవాలయ కమిటీ

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి): మండల పరిధిలో చీదేళ్ల గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో సోమవారం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ప్రారంభించారు. అనంతరం చీదేళ్ల గ్రామంలో ఉన్న కబడ్డీ ప్లేయర్స్ తో లోకల్ టీంలను ఆడించారు. సోమవారం రాత్రి మినీ ఈవెంట్స్ నెల్లూరు వారిచే డాన్స్ బేబీ డాన్స్ ఆటపాటలు తిలకించడానికి ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చారు. కోలాటాలు భాజ భజంత్రీలు తో చెట్ల ముకుందాపురం పురవీధులలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములు భారీ ఊరేగింపు జరిగింది. మంగళవారం నలబోలు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నారు. రాత్రి 8 గంటలకు నటరాజ నృత్య కళానికేతన్ విజయవాడ వారి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు. బుధవారం 8 గంటలకు రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి తెలిపారు .కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, రాజీవ్ గాంధీ , జూలకంటి శ్రీనివాసరెడ్డి జూలకంటి రాజశేఖర్ రెడ్డి, కీర్తి వెంకటరావు, జాల సైదులు,గోట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, అనంతుల అంజయ్య బిజీగ గోపి, చింత రాంబాబు, ఆలయ కమిటీ మెంబర్స్, నూతన దేవాలయ నిర్మాణ కర్తలు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### భారతీయుల నమ్మకానికి ప్రతీక

# శ్రీరాముని భవ్య మందిర దర్శనం

నాంపల్లి,ఫిబ్రవరి,26(ప్రజా జ్యోతి):మండల కేంద్రములోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, భక్తా మార్కండేయ శివాలయంలో భక్తులు పూజ కార్యక్రమం నిర్వహించినారు. కోట్లాది మంది భారతీయుల నమ్మకానికి ప్రతీక అయిన శ్రీరాముని భవ్య మందిర దర్శనానికి నాంపల్లి మండల కేంద్రం నుంచి అయోధ్యకు బయలుదేరారు. శ్రీరామ భక్తులు భువనగిరి రైల్వే స్టేషన్ వరకు ఏర్పాటు చేసుకున్నా ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన శ్రీ ఉమా నాగలింగేశ్వర దేవాలయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంత రెడ్డి, వైస్ చైర్మన్ వీరమల్ల నాగరాజు, శ్రీరామ కోటి గీత జ్ఞాన యజ్ఞం అధ్యక్షులు నక్క భువనేశ్వర్, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మండల సభ్యులు చిరుమామిళ్ల గిరిబాబు,పున్న కోటయ్య, ఈ కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల అధ్యక్షులు కర్నాటి గోవర్ధన్, శ్రీ భక్త మార్కండేయ శివాలయం వైస్ చైర్మన్ గోలి కృష్ణ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మండల ప్రముఖ్ కర్నాటి శ్రీహరి, హనుమాన్ శక్తి జాగరణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పానగంటి మహేశ్ గౌడ్, గుఱ్ఱం వెంకటేశ్వర్లు, రుద్ర వెంకటేశ్వర్లు, ఆలయ పూజారి కర్నాటి పెద్ద పాపయ్య ,శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా స్వామివారికి చక్రస్నానం

హుజూర్ నగర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్టుపై వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి చక్రస్నానం వైభవంగా జరిగింది. ఆలయంలోని విశ్వక్సేనులను పురుష సూక్త సహితంగా అభిషేకములు గావించారు. పట్టు వస్త్రాలు, తులసి మాలతో అలంకరించి వేద పఠనం చేశారు. వేదాంతం మోహన కృష్ణమాచార్యులు వేద పారాయణాలను శ్రావ్యంగా గానం చేశారు. నాలుగు వేదాలను స్వామివారి ముందు పఠించి ఆరాధన చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక వేదికపై సప్తస్వర శ్రీనివాస భజన మండలి గాయకులు కంబాల శ్రీనివాస్, వెంకట శివ, వెంకటరామయ్య పాడిన పాటలు వీనుల విందుగా సాగాయి. ముఖ్యంగా గోవింద, గోవింద, రామయ్య తండ్రి లాంటి కీర్తనలు భక్తులను విశేషంగా ఆకర్షించించాయి. రంగస్థల కళాకారుల సంఘం నిర్వాహకులు దొంతగాని సత్యనారాయణ బృందం ప్రదర్శించిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం యువకులను ఉత్సాహపరిచింది. రాత్రి బలిహరణ పూర్ణావతి జరిపి దోపు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, భాస్కరాచార్యులు, స్తానాచార్యులు దామోదరా చార్యులు, రామకృష్ణమాచార్యులు, జగన్నాథ చార్యులు, భక్తులు గుండా రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, సిబ్బంది శ్రీనివాస్, సీత, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి

రాజాపేట, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల కు రావలసిన పెండింగ్ బిల్లు విషయంలో 18 నెలల నుంచి ఎస్. ఈ. ఐదు మాసాల నుంచి గుంటూరు ఫైనాన్స్ రెండు సంవత్సరాల 10 ఆర్ జి ఎస్ క్రీడా ప్రాంగణాలు స్మశాన వాటికలో పల్లె ప్రకృతి వనం నర్సరీలకు సంబంధించిన బిల్డింగ్ బిల్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముందుకు పోదామని,నిధులు వెంటనే విడుదల చేయాలని కోరినారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటీ మధుసూదన్ రెడ్డి.మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కంచర్ల, శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల కిషన్, ఇంజ లక్ష్మి, బూరుగు భాగ్యమ్మ, నాగిర్తి గోపాల్ రెడ్డి, మూడవత దేవి, సీనియర్ సర్పంచ్ వంచ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో

### ఇకనైనా సౌకర్యాలు

# మెరుగుపరచండి

**మొదటి పేజీ తరువాయి...**

నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా స్టేషన్ పునరుద్ధరణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ శంకుస్థాపన చేశారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ భారత్ స్టేషన్ లో భాగంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ను ఎంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.కానీ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ గత 20 సంవత్సరాల క్రితం ఎలా ఉందో, ఇప్పుడు కూడా అలాగే ఉందన్నారు.ప్రతిరోజూ దాదాపు 3 వేల మంది ప్రయాణికులు మిర్యాలగూడ నుంచి రైలు ప్రయాణం చేస్తూ ఉంటారని,రాత్రి వేళలో వచ్చే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా డబుల్ రోడ్డు వేసి లైటింగ్ ఏర్పాటు చేస్తే వారికి ఇబ్బంది తొలగిపోతుందన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్ కి 30శాతం డిస్కౌంట్ ఇస్తామని రైల్వే శాఖ ప్రకటించిందని అది కూడా ఇంకా అమలు కాలేదన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా ఐనా మిర్యాలగూడ ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారని రైల్వే అధికారులను కోరుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# శ్రీ మారుతీ విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):జాతీయ జూనియర్ క్రీడల్లో (ఎన్ డి జె ఏ ఎం) వారి ఆధ్వర్యంలో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో నిర్వహించిన అథ్లెటిక్స్ లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ మారుతీ విద్యానికేతన్ విద్యార్థి జే.లోకేష్ ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగింది.అలాగే సూర్యాపేట లో నిర్వహించిన గురుకుల్ ఒలింపిక్స్ లో వివిధ విభాగలలో పాఠశాల విద్యార్థులు ప్రథమ,ధ్వితీయ,తృతీయ బహుమతులు సాధించడం జరిగింది.ఈ విద్యార్థులను పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ మీలా మహాదేవ్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువు ల తో పాటు అన్ని రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షిచారు.పిల్లలకు ఉత్తమ శిక్షణను అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాము ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు అనంతుల కృపాకర్,కక్కిరేణి చంద్రశేఖర్,పాఠశాల ఇంచార్జి సత్యనారాయణ రెడ్డిప్రిన్సిపాల్ శ్రీలత ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం

## ప్రజల గోడును విలపిస్తున్న పట్టించుకోని అధికారులు....
## మారమ్మతులు చేయాలని వేడుకోలు....

మోతె ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి ) మండల పరిధిలోనే రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద కరెంట్ తీగలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి ఇంటి పై కప్పుకు కనీసం కొద్ది ఎత్తులోనే 11 కెవి లైన్ ఉండటం ప్రాణాలకు ఇబ్బంది కలిగిస్తుందని ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికి ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడం అస్యాస్పదంగా ఉంది..కరెంట్ అధికారులకు బిల్లులు వసూలు చేసే



అంత మక్కువ ప్రజల సమస్యల మీద లేదు అనడంలో సందేహం లేదు అని ఆ గ్రామ ప్రజలు చెప్తున్నారు. గ్రామంలో పని చేసే కరెంట్ అధికారులు ఏదో సమయం గడవటం కోసం టీ స్టాల్ వద్ద కూర్చొని



ఉదయం 12గంటలకే పోతున్నారని ఈ సమస్య వారికి పట్టడం లేదని.మా ప్రాణాలు పోతే కానీ ఈ అధికారుల్లో చలనం రాదేమోనని రాఘవపురం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు...



## ప్రజా సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బానోతు శీను నాయక్

మోతె ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి ) కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాలు మోతె, మునగాల, నడిగూడెం మండలాల బిజెపి పార్టీ అభిమానులు కార్యకర్తలు ప్రజా సంకల్ప యాత్రను విజయవంతం చేయాల్సిందిగా బిజెపి మోతె మండల పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీను నాయక్ ,మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెరుగు మధులు సోమవారం మోతె మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం అన్ని రంఘలలో అభివృద్ధి చెందుతుందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకమును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా గొర్ల కురుమలు గొర్రెల కోసం గత ప్రభుత్వంలో చెల్లించినటువంటి డిడిలను వెంటనే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు.నల్లగొండలో జరగబోయే అమిత్ షా బహిరంగ సభను ప్రజాసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సేల్ ప్రధాన కార్యదర్శి ఉప్పల రామచంద్రయ్య, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు కొత్త ధర్మారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వెగ్గలం పూర్ణాచారి, ఎస్టీ సేల్ అధ్యక్షులు సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిపారవశ్యంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

### పలు దేవాలయాలలో కార్యక్రమాలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): మిర్యాల గూడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో జాతర లలో, ధ్వజారోహణ ప్రతిష్టా కార్యక్రమాలు, దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాలలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రత్యేకంగా హాజరై పాల్గొన్నారు. బుగ్గ బావి గూడెం శివారులో ఉన్న గంగమ్మ తల్లి జాతరలో ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ప్రతి



ఏటా అనవాయతీగా నిర్వహించే ఈ జాతర కార్యక్రమం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిర్యాల గూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి,గణపతి దేవాలయాల కీర్తి ధ్వజ స్తంభాల, విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణం కోసం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, ఎంపీటీసీ చలపతిరావు, ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## రాచకొండ ఉరుసు ఉత్సవాల పోస్టల్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండలో జరిగే ఉరుసు ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో పురుష ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి నెల ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, నాయకులు ఉప్పల లింగస్వామి ,కొండ్రెడ్డి నరసింహ, జక్కిడి బాల్రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, బాలు నాయక్, ఉప్పల కృష్ణ, ముస్తఫా ఖాన్, సర్కంటి జనార్దన్ రెడ్డి, నయీమ్ షరీఫ్, అడ్డు, పాశం రాము, ఉప్పల రాజయ్య, అబ్బ, రాచకొండ రవి నాయక్, ఇమ్రాన్, ఎండి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సై రామాంజనేయులును సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయులు మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఐయు మండల అధ్యక్షుడు భానోతు జగన్ నాయక్,యువజన నాయకుడు ఈశ్వర్ నాయక్, హుస్సేన్ నాయక్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు దుర్వినియోగం

### చేపల కాంట్రాక్టర్ నిర్వాహకం



నాగారం ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి. నాగారం మండల పరిధిలోని వర్ధమాను కోట శివారులో ఉన్న పెద్దిమ్ చెరువులోని సాగునీటిని చేపల కాంట్రాక్టర్ దుర్వినియోగం చేస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో తన అనుచరులతో తూము నుండి నీటిని విడుదల చేసి తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు వృధా అవుతుండడంతో చేతికి అందించిన పంటలు ఏమైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చెరువులో నీటిమట్టం తగ్గడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో పడ్డారు. నీటి దుర్వినియోగంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని నిమ్మకు



నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నీటిని విడుదల చేస్తుంటే మీరు చూశారా అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి సాగునీటి దుర్వినియోగానికి పాల్పడుతున్న చేపల కాంట్రాక్టర్ పై సంబంధిత మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## రాజాపేటలో శ్రీశివ దుర్గ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

రాజపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)రాజపేట మండల కేంద్రంలో గౌటె బాలరాజు అరుణ దంపతులు ఏర్పాటుచేసిన శ్రీ శివ దుర్గ ధ్యాన మందిరం పిరమిడ్ ను పితామహ సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు ధ్యానం చేశారు. ఆత్మజ్ఞాన సజ్జన సాంగత్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పిరమిడ్ మాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా. మాధురి



రాజాపేట, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ మహిళా మోర్చా విభాగం అధ్యక్షురాలుగా బుల్లెట్ మాధురి చంద్ర నియమితులయ్యారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమె అందుకున్నారు. రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఆమె విద్యార్థి దశలోనే సమాజసేవ, న్యాయపోరాటాలు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టడంతోపాటు, బుల్లెట్ పై తెలంగాణ లోని 10జిల్లాలలో రాష్ట్ర సాధనకోసం ప్రచారం, ఉద్యమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత రెండుసార్లు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ, నియంత్రణ పాలనతో పాటు నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో మోసం చేయడంతోపాటు కెసిఆర్ కుటుంబం అక్రమంగా బాగుపడడం తో తెలంగాణ ఇచ్చిన బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆమె బిజెపి లో చేరారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీకి ప్రజలకు వినలేని సేవలు అందించిన ఆమె కు అప్పటి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఆమె కొనియాడారు . ఆమె సేవలను గుర్తించిన అధిష్టానం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నిర్మించినారు .పలువురు మాధురిని అభినందించారు. తన పదవికి పూర్తి న్యాయం చేయనున్నట్లు బాధ్యతలు అప్పగించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు మాధవి చెప్పారు.

## నేటి నుండి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులు

### సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి...



నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈనెల 27 నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27న వల్లపురం, సిరిపురం, నారాయణపురం 28 న కేశవపురం కరివిరాల కాగిత రామచంద్రపురం, 29న వేణుగోపాలపురం, బృందావనపురం,శ్రీరంగాపురం, మార్చి 1న రత్నవరం తెల్లబెల్లి, ఈకే పేట, మార్చి 2న రామాపురం, చాకిరాల, నడిగూడెం గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో భాగంగా భూసారం పెరిగేందుకు మనమే సహజ సిద్ధ ఎరువులు తయారు చేయడం, పురుగులు, తెగుళ్లు నివారణకు మనమే ద్రావనాలు తయారీపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన పిల్లుట్ల శ్రీనివాస్

కోదాడ టౌన్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) స్థానిక కోదాడ పట్టణంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఈరోజు బహుజన సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మరియు కోదాడ నియోజకవర్గం ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ రాజీనామా చేయడం జరిగింది.గత 2020 డిసెంబర్ 20న రాష్ట్ర అధ్యక్షులు %=ం% ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో పార్టీలో జాయిన్ కావడం జరిగిందని అన్నారు . గత రెండున్నర సంవత్సరాలు గా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల పక్షాన పోరాటం చేయడం జరిగిందని,గత ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం %దీ్రా% ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడనికి, అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు %=ా% ప్రవీణ్ కుమార్ గారికి, రాష్ట్ర కార్యవర్గనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పుతూ,అదేవిధంగా అన్ని విధాలుగా సహకరించిన జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ, నాయకులుకు, కార్యకర్తలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,కొన్ని అనివార్య కారణాల వల్ల ఈరోజు పార్టీకి, పదవులకు రాజీనామా చేయడం జరిగిందని అన్నారు, నాతోపాటు నా సహచర నాయకులు జిల్లా ఇసి మెంబర్ అప్పల సందీప్ గౌడ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి యరసాని కృష్ణ యాదవ్,ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, పట్టణ కార్యదర్శి షేక్ అజర్ బాబా, కోదాడ మండలం అధ్యక్షులు మేరె యల్లారావు, మోతే మండలం అధ్యక్షులు అండెం గోపి గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల గోపినాథ్, తదితరులు రాజీనామా చేసారు అన్నారు, తదుపరి భవిష్యత్తు కార్యాచరణను,సహచర నాయకులు, కార్యకర్తలు తోటి చర్చించి తెలియజేస్తామన్నారు.



## మద్దెలమ్మ దేవాలయ అధ్యక్షుడిగా సూరపల్లి రాము

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) పురపాలక కేంద్రంలోని మద్దెలమ్మ దేవి ఆలయ నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజున బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరపల్లి రాము, ఉపాధ్యక్షుడిగా చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శిగా కడివేరు రాము, సహాయ కార్యదర్శిగా సీతా రాజేందర్, కోశాధికారిగా తడక వెంకటేశం, ధర్మకర్తలుగా తడక అనిల్ మంత్రి రాములు వనం చంద్రశేఖర్ నామాలహరి గర్దాసు మహేష్ కస్తూరి సుజాత వేముల భ్రమరాంబ ఆటిపాముల లక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షులు సీత శ్రీరాములు ఉపాధ్యక్షులు అంకం మురళి మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ తడక గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మరో..రెండు రోజులు మాత్రమే!!

**28 నుంచి ఇంటర్ పరీక్షలు**

**జిల్లాలో పరీక్షకు హాజరుకానున్న32,895 మంది విద్యార్థులు**

**పోలీసు స్టేషన్లకు ప్రశ్నాపత్రాలు**

**ఫోన్ చేస్తే అందుబాటులోకి సైకాలజిస్టులు**

**పరీక్షా సెంటర్ కోసం లొకేటెడ్ యాప్**

**కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహణ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దుస్రునాయక్**

నిడమనూరు, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)పరీక్షలకు మరో రెండు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉంది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దుస్రునాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి, పరీక్షల విభాగం అస్టిసెంట్ కమిషనర్ యూసుఫషరీఫ్ తెలిపారు. నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో 50 పరీక్షా కేంద్రాల్లో 32,895 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి తొలిదఫా ప్రశ్నాపత్రాలు శనివారం జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్లకు చేరాయి. ఆదివారం మిగతా ప్రశ్నాపత్రాలు కూడా చేరినట్లు తెలిసింది. ఇంటర్ పరీక్షల నిర్వహణకు 3 రకాల సెట్ల పరీక్ష పేపర్లను వినియోగిస్తారు. పరీక్ష రోజున ఉదయం డ్రా తీసి ఆయా పరీక్ష నిర్వహకులకు సమాచారం అందజేస్తారు. డ్రాలో ఏ సెట్ అయితే వస్తుందో ఆ సెట్ పరీక్ష పత్రాలను పోలీసు స్టేషన్ నుండి తీసుకోవాల్సి ఉంటుంది. పోలీసు స్టేషన్లో ప్రశ్నాపత్రాలను పోలీసు పహారా నడుమ భద్రపరిచారు.

### ఫోన్ చేస్తే అందుబాటులోకి సైకాలజిస్టులు

ఇంటర్ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థిని, విద్యార్థులు తరుచూ మానసిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ పరిస్థితిని గమనించి విద్యార్థుల సౌకర్యార్థం ఈ ఏడాది ఇంటర్ బోర్డ్ ప్రత్యేక సైకాలజిస్టులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎవరైనా బాలబాలికలు మానసిక పరమైన సమస్యలు ఉంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేస్తే సైకాలజిస్టులు అందుబాటులోకి వచ్చి వారికి ధైర్యాన్ని చెప్తారు. పిల్లల మానసిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఈ ఏడాది ఈ విధమైన ఇంటర్ బోర్డు చేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే చాలా ఉపయోగకరమని విద్యావేత్తలు తెలియజేస్తున్నారు.



### పరీక్షా సెంటర్ కోసం లొకేటెడ్ యాప్

పరీక్షా సెంటర్ తెలుసుకునేందుకు లొకేటెడ్ యాప్ ను కూడా ఇంటర్ అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. హైద్రాబాద్ తదితర పెద్ద పెద్ద సీటిల్లో పరీక్షల కేంద్రాలకు విద్యార్థులు సమయానికి హాజరుకాలేకపోవడం ఆచూకి తెలుసుకోవడంలో జాప్యం అవ్వడం తదితర సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ యాప్ ను వినియోగంలోకి తీసుకువచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమతమ మొబైల్లో ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని టీఎస్ బీఐఈ స్టూడెంట్స్ సర్వీస్ హాల్ టిక్కెట్ నెంబర్ టైప్ చేస్తే సెంటర్ తెలుసుకునే అవకాశం ఉంది.

### కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహణ -జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దుస్రునాయక్

జిల్లాలో ఇంటర్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దుస్రునాయక్ తెలిపారు .ఉదయం 8 గంటలకే విద్యార్థిని, విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయిన పరీక్ష సెంటర్లకు అనుమతించరు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాం. టాయిలెట్స్ ను కూడా ఏర్పాటు చేశాం. పరీక్ష రాసే బాలబాలికలు ఎటువంటి ఒత్తిడికి గురి కావద్దు. ప్రశాంత వాతావరణంలో పరీక్షకు హాజరుకండి. ఏ సమస్య ఉన్నా పరీక్ష సెంటర్ల నిర్వాహకుల దృష్టికి తీసుకురండి.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నాగారం ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి. విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మట్టగజ్జి అవిలయ్య (48) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మోటర్ ఆన్ చేయడానికి ప్రయత్నించగా విద్యుత్ తీగలు కాలికి తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మోతె మండల ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



మోతె ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి ) మోతె మండల ఎస్సై యాదవేందర్ రెడ్డిని సోమవారం స్థానిక మోతె పోలీస్ స్టేషన్లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాకప్పి సత్కరించిన బిజెపి జిల్లా నాయకులు ఉప్పుల రామచంద్రయ్య.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె మండలంలో శాంతిభద్రతలను కాపాడి, రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. బాధ్యతలు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీను నాయకు, బిసి సెల్ ఉపధ్యక్షుడు పెరుగు మధు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సైద నాయకు, వెగ్గలం పూర్ణచారి, కిసాన్ సెల్ అధ్యక్షుడు కొత్త ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఇన్విటేషన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) మున్సిపాలిటీకి చెందిన క్రికెట్ కోచ్ పెరుమాండ్ల అశోక్ అధ్వర్యంలో అండర్ -12 అండర్ -15 క్రికెట్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ఎదులబాద్ లోని ఎఎన్



గ్రౌండ్స్లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. అండర్-12 విభాగంలో మొదటి స్థానంలో హయత్ నగర్ కి చెందిన ఎస్అర్ఎమ్ సిఎఫ్ క్రికెట్ అకాడమీ జట్టు నిలవగా, ద్వితీయ స్థానంలో శ్రీలంకకు చెందిన జట్టు నిలిచింది, అండర్ -15 విభాగంలో ఎస్అర్ఎమ్ సిఎఫ్ క్రికెట్ అకాడమీ జట్టు మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో బెంగుళూర్ జట్టు నిలిచింది. ఈసంధ్భంగా క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎమ్ సిఎఫ్ క్రికెట్ అకాడమీ ఫౌండర్ పసుపులేటి రిషిత శ్రీ ఎస్ఆర్ఎమ్ సిఎఫ్ క్రికెట్ అకాడమీ హెడ్ కోచ్ పీవి శ్రీనివాస రావు, కాంగ్రెస్ నాయకులు కొండమడుగు భీమయ్య కోచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.